

ప్రతి స్త్రీని, ప్రతి పురుషుడిని శాస్త్ర ధానం నుంచి విముక్తుల్ని చేయండి

- డా. బీఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 114 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (2-10-2022) | పేజీలు : 8

## "నా సేన కోసం.. నా వంతు"కు రూ.2 లక్షలు విరాళం

**హైదరాబాద్, (జనస్వరం) :** సిరిపురపు రమేష్‌ని అభినందించిన పీ.ఏ.సీ. సభ్యులు కొణిదెల నాగబాబు "నా సేన కోసం.. నా వంతు.." కార్యక్రమం కోసం రూ. 2 లక్షలు డీ.డీ. రూపంలో జనసేన పార్టీకి విరాళం అందజేసిన చోడవరం నియోజకవర్గం నాయకులు సిరిపురపు రమేష్‌ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు ప్రత్యేకంగా అభినందించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రజల కోసం పోరాడుతున్న తీరు, పేద ప్రజలకు సహాయం అందజేస్తున్న విధానానికి ఆకర్షితులై జనసేన పార్టీకి అండగా నిలబడుతున్న ప్రతీ ఒక్కరి ప్రోత్సాహం చూస్తుంటే రానున్న ఎన్నికల్లో జనసేన విజయం అనివార్యం అనిపిస్తోందని నాగబాబు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ , వీర మహిళ కృపా, జనసేన నాయకులు నల్లం శ్రీనివాస్, చోడవరం జన సైనికులు బొబ్బిలి నాయుడు, కొల్లి గణేష్, సీతా గణేష్, పరమేష్ పాల్గొన్నారు.



## సరస్వతి దేవిని అర్చించిన పవన్ కళ్యాణ్



**- అక్టోబర్ మాసంలో నిర్వహించే పార్టీ కార్యక్రమాలపై ముఖ్య నిర్ణయాలు**

**హైదరాబాద్, (జనస్వరం) :** శరన్నవ రాత్రి పర్వ దినాల్లో భాగంగా పంచమి తిధిని పురస్కరించుకొని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సరస్వతి పూజ నిర్వహించారు. శుక్రవారం ప్రభాత సమయాన శాస్త్రోక్తంగా పూజాదికాలు చేపట్టారు. తెల్లవారుజామునే హైదరాబాద్ కార్యాలయానికి చేరుకున్న పవన్ కళ్యాణ్ అమ్మవారిని అర్చించి తెలుగు రాష్ట్రాలకు సకల శుభాలు కలుగ చేయాలని ప్రార్థించారు. పూజానం తరం పార్టీ ముఖ్య నాయకులు, కార్యాలయ నిర్వాహకులతో సమావేశమై అక్టోబర్ మాసంలో పార్టీపరంగా నిర్వహించ తలపెట్టిన సమావేశాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళగిరిలో నిర్వహించనున్న పార్టీ. సమావేశాలకు సం బంధించి కీలక సూచనలు చేశారు. క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయించిన వలంటీర్లు, వీర మహిళలతో విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సోషల్ మీడియా - శతఘ్ని క్రియాశీలక సభ్యులతో పవన్ కళ్యాణ్ సమావేశమవుతారు. జిల్లాలవారీగా సమీక్షలు చేపట్టబోతున్నారు. ఈ సమీక్ష సమావేశాలు కృష్ణా జిల్లా, విజయవాడ అర్బన్ లతో మొదలవుతాయి. నా సేన నా వంతు కార్యక్రమంపై సమీక్ష.. చేపట్టనున్నారు. రాష్ట్ర యాత్ర నిర్వహణకు సంబంధించి సన్నాహకాలపై ముఖ్య నేతలతో సమాలోచన జరుపుతారు. గతంలో సంకల్పించిన అనుష్టుప్ నారసింహ యాత్ర చేపట్టడంపై ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చర్చించారు. తొలుత కొండగట్టు ఆంజనేయ స్వామికి పూజలు జరిపి ధర్మపురి క్షేత్రానికి వెళ్లి నరసింహ స్వామిని దర్శించే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అనంతరం తెలంగాణలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బి.మహేందర్ రెడ్డి, నేమూరి శంకర్ గౌడ్, ఎ.వి.రత్నం, పి.హరిప్రసాద్, షేక్ రియాజ్, యాతం నగేష్, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## పోడారాల పల్లి గ్రామ ప్రజలకు పునరావాసం కల్పించండి

**జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**

**ధర్మవరం (జనస్వరం) :** ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలం పోడరాలపల్లి గ్రామానికి చెందిన వారికి పునరావాసం కల్పించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్డీఓ తిప్పే నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పోడరాలపల్లి గ్రామా నికి చెందిన జిల్లేడు బండ ప్రాజెక్టు 0.48 టిఎంసి ఉన్నది. ఇందుగ్గాని ప్రభుత్వం రిజర్వాయర్ ను పెంచుతూ డ్యాం నిర్మాణం చేపట్టడంతో 2.48 టీఎంసీ కెపాసిటీకి పెంచడంతో ఆ గ్రామంలో నీరు వచ్చి, గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండలానికి సంబంధించిన రామ సాగరం, గోపాలపురం గ్రామాలకు సంబంధించి దాదాపుగా ఎనిమిది వందల ఎకరాలలో గల పంటలు ముంపుకు గురవుతున్నాయని, ముంపుకు గురైన రైతులకు నష్టపరిహారం ఎంత చెల్లిస్తారనేది ప్రకటించిన తర్వాతనే, ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని వారు కోరారు. తదుగుణంగా అధికారులు త్వరలోనే నిర్ణయాలు తీసుకొని రైతులను, ప్రజలను ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు అడ్డగిరి శ్యాం కుమార్, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శీనివాసులు, రూరల్ మండలం కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి, జిల్లా ఐ.టి కోఆర్డినేటర్ పసల శ్యాంసుందర్, పేరూరు శ్రీనివాసులు, కోటికి రామాంజి, దాడి తోటి కృష్ణయ్య, నారాయణస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.






ప్రజలకు తలనొప్పిగా మారిన జగన్ పర్యటనలు!!

# వైసీపీ ప్రభుత్వంలో "గంజాయి" పెంపకం




గత కొన్ని వారాలుగా ఆంధ్రా ప్రజానీకాన్ని మాత్రమే కాక పక్క రాష్ట్రాలను కూడా ఉలిక్కిపడేలా చేసిన వార్త "ఆంధ్రప్రదేశ్ నుంచి వివిధ రాష్ట్రాలకు రవాణా అవుతున్న గంజాయి".

ఏపీ, ఒడిశా సరిహద్దుల్లో దశాబ్దాలుగా గంజాయి సాగు జరుగుతోందని మన నాయకులకు తెలియదా! స్థానిక ప్రభుత్వ యంత్రాంగానికి తెలియదా? ఈ ఏడాదిలో ఇప్పటివరకు 2.90 లక్షల కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు గణాంకాలు చెప్తున్నాయి. గత పదేళ్లతో పోలిస్తే గతేడాది స్వాధీనం చేసుకున్న గంజాయే ఎక్కువ అని 26/10/2021 తారీఖున జరిగిన విలేకరుల సమావేశంలో డిజిపి గౌతమ్ సవాంగ్ స్వయంగా వెల్లడించడం గమనార్హం.

విశాఖ ఏజన్సీ ప్రాంతంలో దాదాపు పాతిక వేల ఎకరాల్లో గంజాయి సాగు జరుగుతుందన్న సంగతి ప్రభుత్వ అధికారులకు, పాలక పక్ష నాయకులకు తెలియదంటారా? ఢిల్లీ, కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక లాంటి రాష్ట్రాల ఉన్నత స్థాయి అధికారులు విలేకరుల సమావేశం పెట్టి ఆంధ్రా నుంచి రవాణా అవుతున్న గంజాయి అని చెప్పాకే ఆంధ్రా పోలీసులకు, అధికార యంత్రాంగానికి ఈ విషయం తెలిసిందా? జనసేనాని గంజాయి సాగు, రవాణా అంశం మీద ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన వెంటనే హుటాహుటిన పోలీస్ దొరలు ఎందుకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వాస్తవాలను ఒప్పుకున్నారు? పవన్ కళ్యాణ్ గారు ఆవేశంతోనో, అనాలోచితంగానో ట్వీట్లు చేయలేదు. ఆయన దగ్గర ఈ గంజాయి వ్యవహారానికి సంబంధించి పూర్తి సమాచారం ఉంది. ఈ సమస్యపై ఆయనకు సమగ్ర అవగాహన కూడా ఉంది. ఈ అంశాన్ని ప్రజలు రాజకీయ కోణంలో చూడరాదు, ఇదొక సామాజిక సమస్యలా చూడాలి.

మనం గమనిస్తే జనసేన అధినేత 2018 ఉత్తరాంధ్ర పర్యటన సందర్భంగా ఈ గంజాయి సాగు మరియు రవాణా అంశాన్ని తన ఉపన్యాసంలో ప్రస్తావించారు. నిరక్షరాస్యులను, నిరుద్యోగులను మాదకద్రవ్యాల మాఫియా ఎలా ట్రాప్ చేసి వాడుకుంటుందో చాలా స్పష్టంగా వివరించారు. అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదు. ఇప్పుడున్న ప్రభుత్వ అధినేత తన భవిష్యత్తే అగమ్యగోచరంగా ఉందని గ్రహించి సొంత పనులు చక్కబెట్టే ప్రయత్నాలలో ఉన్నారు తప్ప ఈ గంజాయి వ్యవహారం పై ఆయనకు చిత్తశుద్ధి ఉన్నట్టు కానరట్లేదు. నిరుడు పదేళ్లలో కన్నా గతేడాది 2020 -21 అత్యధికంగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారంటే ఈ సమస్య తీవ్రతను మనం అర్థం చేసుకోవచ్చు.

"సరిహద్దు కూడా లేని ఆంధ్రా నుంచి గంజాయి మా రాష్ట్రానికి రవాణా అవుతోందంటే ఖచ్చితంగా ఇది ఆంధ్రా అధికార యంత్రాంగం వైఫల్యమే" ? పోలీస్ ఉన్నతాధికారి, కేరళ

"దోషులను విచారిస్తే విశాఖ ఏజన్సీ ప్రాంతాల నుంచే గంజాయిని తరలిస్తున్నట్టు తెలిపారు" ? పోలీస్ ఉన్నతాధికారి, కర్ణాటక

ఇక్కడ మరో ముఖ్య అంశం ఏంటంటే ద్వారంపూడి చంద్రశేఖర్ లాంటి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు కాకినాడ పోర్టులో పట్టుబడ్డ పలువురు స్మగ్లర్లను పెద్ద మనుషులుగా అభివర్ణించడం! ఈ పరిణామాలన్నీ గమనిస్తుంటే ఇంకా ఎన్ని అరాచకాలు, అక్రమాలు ఏ ముసుగులో సాగుతున్నాయో అన్న అనుమానం కలుగకమానదు. ఏదేమైనా చక్కటి పర్యాటక ప్రాంతంగా, ప్రశాంతమైన నగరంగా ఖ్యాతిగాంచిన విశాఖపట్నం నగరం మీద ఈ గంజాయి వ్యవహారం ఒక మాయని మచ్చే అని చెప్పొచ్చు.

వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన కొన్నాళ్ళకు రాష్ట్రంలో ఉద్రిక్తతలు ఎక్కువయ్యాయి అన్నది నిర్వివాదాంశం. వైసీపీ నాయకులు అగ్ర నేతలు మాట్లాడుతూ మా ప్రభుత్వంలోనే జరిగిందా గత టీడీపీ ప్రభుత్వంలో జరగలేదా ? అన్న మాటలు వారి నుండి వినిపిస్తుంటే, వాళ్లేనా మేము దోచుకోకూడదా అన్న చందాన తీరు కనిపిస్తోంది. గంజాయి వ్యవహారంలో గురించి దేశం మొత్తం మన ఆంధ్ర రాష్ట్రం వైపు చూస్తుంటే మన తెలుగు మీడియా వాటిని పట్టించుకోకపోవడం దౌర్భాగ్యం.

## ఎడిటోరియల్

Written By
@27dots (ట్విట్టర్)

# "జేఎస్పీ గ్లోబల్ టీం"తో జనసేనపార్టీ తూర్పుగోదావరి అధ్యక్షులు కందుల దుర్గేష్‌తో జూమ్ కాల్ సమావేశం

అమరావతి, (జనస్వరం) : జేఎస్పీ గ్లోబల్ టీం సభ్యులు సురేష్ వరికూటి అధ్యక్షతన వివిధ దేశాల ఎన్ఆర్ఐ జనసైనికులతో జూమ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేనపార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వివిధ దేశాల జనసైనికులతో జూమ్ సమావేశం కావడం చాలా ఆనందంగా ఉన్నారు. అన్ని దేశాల జనసైనికులను ఒక తాటిమీదకు తీసుకురావడానికి కృషి చేస్తున్న జేఎస్పీ గ్లోబల్ టీమ్ సభ్యులకు కృతజ్ఞతలు చేశారు. ఇలా అన్ని దేశాల వారు ఐక్యమత్యంగా ఉండటం వల్ల జనసేనపార్టీ ఐక్యతను సూచిస్తుందన్నారు. పూర్తి స్థాయి నియోజకవర్గ ఇంచార్జ్ లను నియమించడానికి జనసేనాని కొన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే అన్ని నియోజకవర్గ స్థానాల్లో బలమైన నాయకులను నియమించడానికి జనసేనాని సిద్ధంగా ఉన్నారన్నారు. జనసేనపార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్ర, జనవాణి కార్యక్రమాలు సామాన్యుని దగ్గరికి చేరి, జనసేన పార్టీని అభిమానించడం మొదలు పెట్టారన్నారు. సోషల్ మీడియా మనకు ఉన్న బలమైన ఆయుధమని, ప్రస్తుత పరిస్థితుల్లో జనసేనపార్టీని సామా న్య ప్రజలకు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా చేర వేయడంలో మనకు అంత సహకారం లేదన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి రాజధానిగా మద్దుతు ఇస్తు న్నది కేవలం ఒక్క పవన్ కళ్యాణ్ అని అన్నారు. అమరా వతి రాజధానిగా జనసేనపార్టీ ఎప్పుడూ ప్రోత్సహిస్తూ, ఇతర ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఉన్నా మని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. సీనియర్ నాయకులు సైతం ఓటమిని చవిచూసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా మన్నారు. పవన్ కళ్యాణ్ బస్ యాత్ర అన్ని అంశాల్ని కూలంకషంగా పరిశీలించి, బలమైన వ్యూహాత్మక విధానా లతో ప్రజల్లోకి వచ్చేట్టుగా ప్రణాళికలు జనసేనాని సిద్ధం చేస్తున్నారన్నారు. అలాగే నా సేన కోసం నా వంతు కార్య క్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు. వివిధ నియోజకవర్గ ఎన్ఆర్ఐ జనసైనికులు తమ సందేహాలను కందుల దుర్గేష్‌ని అడగ్గా వారికి ఓపిక తో సమాధానాలు ఇచ్చారు.




# దసరా ఉత్సవాలకు నత్తనడకన ఏర్పాట్లు

**- జనసేనపార్టీ అమ్మవారి ధార్మిక సేవ మండలి సభ్యులు, నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన వెంకట మహేష్**

విజయవాడ, (జనస్వరం) : దసరా ఉత్సవ ఏర్పాట్లను శనివారం జనసేనపార్టీ అమ్మవారి ధార్మిక సేవ మండలి సభ్యులు, నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన వెంకట మహేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ దసరా ఉత్సవ ఏర్పాట్లు నత్తనడకన సాగుతున్నాయన్నారు. శాఖల మధ్య సమన్వయం లేదని ఎద్దేవా చేశారు. క్యూలైన్ల ఏర్పాటు కూడా ఇంత వరకు పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య భక్తులకు భోజన వసతి, లిఫ్ట్ సౌకర్యం కల్పించాల్సిందేనని డిమాండ్ చేశారు. పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖలకు చెందిన సిబ్బందికి రోజుకు 180 రూపాయలతో భోజనం ఏర్పాట్లు సామాన్య భక్తులకు 20 రూపాయలతో సాంబార్ అన్నం ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. కళా వేదిక ఇంతవరకు ఏర్పాటు చేయలేదని తెలియజేశారు. పార్కింగ్ అస్తవ్యస్తంగా ఉందన్నారు. దుర్గా ఘాట్ లో జల్లు స్నానాలు సరిగ్గా పనిచేయడం లేదని తెలిపారు. దుర్గా ఘాట్ లో మహిళ భక్తులు బట్టలు మార్చుకునేందుకు సరైన ఏర్పాట్లు చేయలేదని ప్రశ్నించారు. అంతరాలయం బయట ఉచిత దర్శనం క్యూ లైన్ లో సామాన్య భక్తులకు ఉక్కపోత తప్పదు ఫ్యాన్లు సరిగా పనిచేయడం లేదని ఫ్యాన్లు సంఖ్య సరిపోదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ధార్మిక సేవ మండలి సభ్యులు నారంశెట్టి కుర్మారావు, కరిమికొండ శివరామ కృష్ణా, బుద్ధన ప్రసాద్, రాళ్ల పూడి గోవింద్, పుల్లారావు, శానంపూడి శిరీష, రమాదేవి, ఉదయ లక్ష్మి, విజయలక్ష్మి, సుజాత రావు, కాంత కుమారి, విజయవాడ నగర అధికార ప్రతినిధి ముద్దాన స్టాలిన్ శంకర్, 37, 38, 53 డివిజన్ అధ్యక్షులు తమ్మిన లీల కరుణాకర్, సిగనంశెట్టి రాము, పొట్నూరి శ్రీనివాస్, విజయవాడ నగర సంయుక్త కార్యదర్శి గన్ను శంకర్, జనసేన పార్టీ నాయకులు నామాల కార్తీక్, నోటచర్ల పవన్ కళ్యాణ్, తమ్మిన అరవింద్, సోమీ మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# 7వ రోజు గిరిసేన జనసేన - జనం వద్దకు జనసేన

**పాలకొండ, (జనస్వరం) :** పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గ వీరఘట్టం మండలం, గంగంపేట పంచాయతీ రామాపురం గిరిజన గ్రామంలోని ప్రజా సమస్యలు, గ్రామ సమస్యలును వీరఘట్టం మండలం జనసైనికులు ఇంటింటికీ తిరిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మత్స పుండరీకం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చూసి అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతి తారాస్థాయికి చేరింది. ఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎం సమస్యల మీద స్పందించడమే మానేశారు. అవినీతినీ ప్రోత్సహిస్తున్నారు. ప్రజాసమస్యలను గాలికొదిలేశారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను ఏం చేస్తున్నారో తెలియదు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు లేవు.



కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే కోట్లాది రూపాయలు ఏమవుతున్నాయని మత్స పుండరీకం ప్రశ్నించారు. జనసేన జాని మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన నాయకులు ప్రజలను పట్టి పీడిస్తున్నారు. ప్రజలకు ఎటువంటి రాయితీలు రాకుండా చేస్తున్నారు. గిరిజన గ్రామాల్లో అభివృద్ధి అనేది లేకుండా చేశారు. చాలా దారుణమైన పరిస్థితి లో ఇక్కడ ప్రజలు వున్నారు. అర్హులైన వారికి విద్యుత్ బిల్లు సాకు చూపించి వారి పెన్షన్లు, పథకాలు తొలగిస్తున్నారు. కర్ణేన సాయి పవన్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ధనిక అని తేడా లేకుండా ఈ వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో సమస్యలు కనిపిస్తున్నాయని ఒక్కో గ్రామంలో ఒక్కో రకమైన సమస్య ఉందని తెలిపారు. ప్రజలు అందరూ కూడా పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రినీ చేసుకోవాలని కోరుకుంటున్నారుని సాయి పవన్ అన్నారు. రాజు మాట్లాడుతూ గ్రామ గ్రామన జనసేన పార్టీ జెండాను రెపరెపలాడిస్తాం, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయకేతనం ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోడి వెంకట రావు నాయుడు, దూసి ప్రణీత్, అన్ను రామకృష్ణ, కంటు మురళి తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురంలో "నా సేన కోసం నా వంతు"



**పార్వతీపురం (జనస్వరం) :** సీతానగరం మండల పార్టీ కార్యాలయంలో, పార్వతీపురం నియోజకవర్గం నాయకులు, జనసైనికులు సమావేశమై నా సేనా కోసం నావంతు కార్యక్రమం నిర్వహించి, తమ విరాళాలను ఫోన్ పే ద్వారా కేంద్ర పార్టీ కార్యాలయం అధికార బ్యాంక్ ఖాతాకు అమౌంట్ పంపడం జరిగింది. అలాగే పార్వతీపురం నియోజక వర్గంలో ఉన్న ప్రతి ఒక్క జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలకు ఈ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. మీకు తోచినంత విరాళం ఇచ్చి, పార్టీ చేసే మంచి కార్యక్రమాలలో మీరు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం నియోజక వర్గ నాయకులు కాతా విశ్వేశ్వర్ రావు, అల్లు రమేష్, చిట్లు గణేష్, కర్రి మణికంఠ, జై శంకర్, జన సైనికులు ధనుంజయ కిషోర్, రాజు, భాస్కర్, బర్ల వెంకటరమణ, పవన్, బొత్స ఆనంద్, కర్రి పద్మారావు, సాయి తరుణ్, దుర్గ ప్రసాద్, శివ, చంద్ర శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కటారిపాళెంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలి

### కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 133వ రోజున 50వ డివిజన్ కటారిపాళెం ప్రాంతంలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ తిరిగి ప్రజాసమస్యలను అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ కటారిపాళెంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల సౌకర్యార్థం ఈ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ మంజూరైందని, పిల్లర్లు కూడా వేసి ఉన్నారని, కానీ నేటికీ నిర్మాణం పూర్తి కాలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ నిధులను ఉచితాలకు మళ్లించకుండా ఉండుంటే ఈపాటికి చక్కటి కమ్యూనిటీ హాల్ ఏర్పాటై ఉండేదని, కానీ



వైసీపీ అధికారంలోకి రావడమే ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా త్వరితగతిన కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని, లేని పక్షంలో తాము ఎమ్మెల్యే అయిన తర్వాత వైసీపీ వైఫల్యాన్ని ఇంటింటికీ దండోరా వేయించి మరీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని అత్యాధునికంగా ఉండేలా పూర్తి చేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారి స్రవంతికి "కర్నాటక పవన్ కళ్యాణ్ అభిమానుల" ఆర్థిక సాయం



**పుట్టపర్తి (జనస్వరం) :** నియోజక వర్గం నల్లమడ మండలం కు చెందిన పీ.స్రవంతి తల్లి యాక్సిడెంట్ లో చనిపోయారు. అలాగే తన నాన్న కూడా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ సేవా అసోసియేషన్ వారు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చి 1 లక్ష 50 వేల రూపాయల చెక్కును పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పీ. స్రవంతి కుటుంబానికి అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధర్మవరం ఇంచార్జ్ చిలకం మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా అందించారు.

ఈ కార్యక్రమంలో అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సేవా సంఘం ప్రెసిడెంట్ మురళి గౌడ, గౌరవాధ్యక్షులు మంజునాథ్, రాష్ట్ర సభ్యుడు ఓంకార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పత్తి చంద్రశేఖర్, అబ్దుల్ అబు, దాసరి రామాంజనేయులు, నల్లమడ అధ్యక్షులు మహేష్, డాక్టర్. తిరుపతెంద్ర దివాకర్ రెడ్డి, ఆనంద్, చంద్ర, వంశీ, హరి, శివ, గణేష్, ప్యాదిండి వెంకటేష్, వీర మహిళ మని ప్రియ, జబి, పాల్గొన్నారు.

# గిరిజన వృద్ధులకు కంటి చికిత్సకు జనసేన చేయూత

**ఆత్మకూరు, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేయాలన్న దృఢ సంకల్పంతో కొనసాగుతున్న పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమం ఈరోజు ప్రజల ఆశీస్సులతో 16వ రోజుకు చేరుకుంది. పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమంలో గతంలో గిరిజన కాలనీలో పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సుబ్బమ్మ, రమణయ్య అను




గిరిజన నిరుపేద వృద్ధులను ఈరోజు స్థానిక ప్రైవేటు కంటి వైద్యశాలలో చూపించి వారికి మందులు ఇప్పించడం జరిగింది. తదుపరి పవనన్న ప్రజాబాట 16వ రోజు నెల్లూరు పాలెం ముస్లిం బజార్లో నిర్వహించి స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికై మా వంతుగా పోరాడు తామని ఈ సందర్భంగా వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సురేంద్ర, వంశీ, చంద్ర, పవన్, వేణు, తిరుమల, నాగరాజు, అనీల్, భాను, ఆనంద్ పాల్గొన్నారు.

## నారీస్వరం

## "గంజాయి అడ్డా"గా ఆంధ్రప్రదేశ్

నేటి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో యువతను నిర్వీర్యం చేసే మాదక ద్రవ్యం అయిన గంజాయి రవాణా లో మొదటి స్థానం అక్రమించటం ఓహో ఇది ఆంధ్రప్రదేశ్ చేసుకున్న అదృష్టం, శాంతి భద్రతల, తనిఖీ వ్యవస్థల పని తీరుని తేటతెల్లం చేస్తూ సాధించిన చీకటి సామ్రాజ్యపు ఘన చరితం. ఏ రాష్ట్రంలోనూ ఆంధ్రప్రదేశ్‌లో స్వాధీనం చేసుకున్నంత గంజాయి దొరక లేదని సాక్షాత్తూ మాదక ద్రవ్యాల నియంత్రణ సంస్థ (నార్కోటిక్ కంట్రోల్ బోర్డ్) ఇచ్చిన నివేదిక 2021లో వెల్లడించారు. దేశవ్యాప్తంగా జరిపిన దాడుల్లో దొరికిన గంజాయిలో దాదాపు 26.7 శాతం అంటే 2 లక్షల కిలోల గంజాయిని ఆంధ్రప్రదేశ్‌లో స్వాధీనం చేసుకున్నారంటే ఏ స్థాయిలో గంజాయి అందుబాటులో ఉందో అర్థం అవుతుంది దేశాలు దాటి రాష్ట్రాలు, రాష్ట్రాల నుండి చిన్న గల్లీల వరకు ఎన్నో రకాల మాదక ద్రవ్యాలు నిత్యావసర వస్తువుల్లా సులువుగా దొరుకుతున్నాయంటే, నిఘా వ్యవస్థకు, రక్షణ వ్యవస్థకు చిక్కకుండా జరిగే చీకటి వ్యాపారం ఏ స్థాయిలో వేళ్లూనుకొని వటవృక్షంలా మారి పోయిందో ఊహించటం కష్టమే. ఎక్కడో మొదలైన ఈ విష సంస్కృతి మూలాలు నలు చెరుగులా వ్యాపించి ఉధృతం గా వ్యాపిస్తోంది. అధికార యంత్రాంగాలకు, పని చేసే సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవటం, తనిఖీ విధానాలు అమలుకు తగిన యంత్ర పరికరాలు అందుబాటులో లేకపోవటం, చుట్టూ వ్యాపించి ఉన్న సాగర తీరం వల్ల అక్రమంగా మాదకద్రవ్యాల సరఫరా ఆటంకం లేకుండా సాగిపోతుంది.

గంజాయికి శాస్త్రీయ నామం కేనబీస్. గంజాయిలో శారీరక, మానసిక ఒత్తిడి తగ్గించటానికి ఉపయోగపడే డెల్టా 9 టెట్రాహైడ్రో కెనాబినోల్ అనే పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఒకప్పుడు ఆహారం, మందుల తయారీకి వాడేవారట, తర్వాతి కాలంలో ప్రమాదకరమైన ఈ గంజాయి వాడకాన్ని నిషేధించారు, గంజాయి మొక్కలు పెంచటం, రవాణా చేయటం చట్టరీత్యా నేరం. నేరం కాబట్టే రహస్య పద్ధతుల్లో రవాణా చేస్తూ దొరికిపోతుంటారు.

నిజానికి ఇది ఒక పద్ధతి ప్రకారం 16 - 25 సంవత్సరాల లోపు వయసు ఉన్న విద్యార్థులు, చిన్న పిల్లలకు గంజాయి మత్తుకు అలవాటు చేస్తారు, అలవాటు అయ్యాక అది వ్యసనంగా మారి నిరంతరం కావాలని కోరుకునేలా చేసి, వాళ్లకు ప్రత్యేకంగా సరఫరా చేసేందుకు ఒక పెద్ద వ్యవస్థనే స్మగ్లర్లు నడిపిస్తుంటారు. పట్టణ ప్రాంతాలలో విచ్చలవిడిగా, గంజాయిని అలవాటు చేసి బానిసలుగా మారిన వారికి తెలిసేలా ఉంచి సిగరెట్‌ల రూపంలోను, చిన్న చిన్న ప్యాకెట్లుగాను తయారు చేసి సరఫరా చేస్తుంటారు. మద్యం, కల్తీ కల్లు, గుడుంబా, సిగరెట్, బీడీ, గుట్కా, జర్దా, తంబాకు, గంజాయి, బంగ్, నల్లమందు, కొడైన్, పెథిడిన్, హెరాయిన్, కొకైన్, ఇవ్వన్నీ మత్తు కలిగించేవే ఒక్కో దాని ప్రభావం ఒక్కోలా ఉండి వ్యసనంగా మారి భవిష్యత్తు అంధకారంగా చేస్తాయి.

మత్తు పదార్థాలను వాడటం వల్ల నాడీ వ్యవస్థ ద్వారా మెదడులోని నాడీ కణాల మీద ప్రభావం చూపుతుంది, నాడీ కణాలు ఉత్తేజితం అవుతాయి. డోపమైన్ అనే హార్మోను విడుదలవుతుంది దాని వల్ల మత్తుగా కొత్త అనుభూతి పొందుతారు. ఇలా మొదలైన అలవాటు మత్తు పదార్థాలకు దూరం ఉండలేనంత వ్యసనంగా మారి పోయి బానిసలుగా మారిపోతుంటారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడితే జీవన విధానమే మారిపోతుంది. కృత్రిమ అనుభూతులకు అలవాటు పడి సహజమైన సంతోషాలకు దూరం అయిపోతారు. ధ్యాస మొత్తం ఆ మత్తు పదార్థం చుట్టే తిరుగుతూ ఉంటుంది. వాటి కోసం ప్రాకులాడటం దొరకపోతే ప్రవర్తన మారిపోయి. కోపం. అసహనం ఎక్కువవుతాయి. పిచ్చి పట్టినట్లు ప్రవర్తిస్తారు. బజారులో దొరికే వస్తువు కాదు కాబట్టి రహస్యం గా కొనుక్కోవాలి కొనాలంటే డబ్బులు కావాలి. ఆ డబ్బు లేకపోతే దొంగతనాలు చేయడం, మత్తుకు బానిస అయితే అది దొరకక పోతే ఆత్మహత్యలు చేసుకోవడం లాంటివి కూడా జరుగుతున్నాయి.

మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవటం ప్రాణానికి హాని. ప్రాణం ఉన్నా లేనట్లు నిర్జీవంగా, నిస్సత్తువగా,నిస్తేజంగా మారిపోతారు. శారీరకంగా, మానసికంగా కుంగిపోయేలా చేస్తాయి. నాడీ వ్యవస్థ పని తీరుపై తీవ్ర ప్రభావం చూపి, నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుంది. ఇలాంటి ఉన్మాద స్థితిలోనే నేరాలు చేస్తుంటారు, అత్యాచారాలకు పాల్పడుతుంటారు. ప్రమాదాల బారిన పడుతుంటారు. ఎక్కడ చూసినా యువతపై ఎక్కువగా మత్తుపదార్థాల ప్రభావం ఉంది అందుకే మాదక ద్రవ్యాల బారిన పడకుండా రేపటి భవిష్యత్తు తరాలను కాపాడుకోవాలి

- నారీస్వరం

# బెజవాడ పశ్చిమంలో పోతిన మహేష్ పుట్టినరోజు వేడుకలు

**విజయవాడ, (జనస్వరం) :**
**51వ డివిజన్ అధ్వర్యంలో..**



జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్ లో శుక్రవారం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృద్దులకు చీరల పంపిణీ చేశారు. డివిజన్ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ సమస్యల పరిష్కా రం కోసం నిత్యం పోరాడే వ్యక్తి పోతిన మహేష్ అని అన్నారు. ఆయన గెలుపే లక్ష్యంగా డివిజన్ లోని ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవ రావు, చిరంజీవి, మదన్ కుమార్, సాయి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

**52వ డివిజన్ అధ్వర్యంలో..**

విజయవాడ డైనమిక్ లీడర్ జనసేన పార్టీ రాష్ట్ర



అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ జన్మదిన సందర్భంగా, మంతాపురం రాజేష్, నల్లబిల్లి కనకారావు ఆధ్వర్యంలో భవాని పురం ఎస్.కే.సీ.వీ చిల్డ్రన్స్ ఆశ్రమంలో శుక్రవారం అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు స్టాలిన్ శంకర్, రెడ్డిపల్లి గంగాధర్, జితేంద్ర, మంతపురం రాజేష్ మదన్, వల్లంశెట్టి రాజు, ఆలమూరు మల్లి, రెడ్డి పాల్గొన్నారు.

**మహిళకు తోపుడు బండి అందజేత :**

శుక్రవారం జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ప్రతినిధి పోతిన మహేష్ పుట్టినరోజు సందర్భంగా 51వ డివిజన్‌లో నివాసించే ఒక నిరుపేద మహిళకు తోపుడు బండి అందజేశారు.



## 19వ రోజు పవనన్న ప్రజాబాట

**ఆత్మకూరు, (జనస్వరం) :** జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం ఈరోజు 19వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జగన్నాథరావు పేటలో పర్యటించి అక్కడి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేనపార్టీ తరఫున తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇవ్వడం జరిగింది. మున్సిపాలిటీగా రూపాంతరం చెంది పుష్కరకాలము గడిచినప్పటికీ నేటికీ మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రజలు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు. సకల సౌకర్యాలతో ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేనపార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేనపార్టీ నాయకులు వంశీ, చంద్ర, పవన్, తిరుమల, నాగరాజు, అనిల్, భాను, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ

**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 138వ రోజున 3 వ డివిజన్ దీన్ దయాల్ నగర్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ జనసేన పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన జెండాను ఘనంగా ఆవిష్కరించిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి, అనంతరం వారు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ తిరిగి ప్రజాసమస్యల అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు ముగియగానే పవన్ కళ్యాణ్ సీఎం అవడం తథ్యమని, అందుకు అంకురార్పణ నెల్లూరు సిటీ నియోజకవర్గం నుండే మొదలైందని అన్నారు. ఏ ఇంటి తలుపు తట్టినా తమను అపూర్వంగా ఆదరిస్తున్నారని అన్నారు. నగరంలో అనేక ప్రాంతాల్లో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణలు చేస్తున్నామని, వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు.. జీవన్, చిన్నా, మస్తాన్, పెంచలయ్య, హేమంత్ రాయల్, కుక్క ప్రభాకర్, కార్తిక్, వరప్రసాద్, దివాకర్,వినయ్, ఈశ్వర్, చరణ్, సాయి, ఇతర కార్యకర్తలు వీరమహిళలు శిరీష రెడ్డి, ఝాన్సీ, శశిరేఖ, లలిత తదితరులు పాల్గొన్నారు.

## జనం వద్దకు జనసేన

**పార్వతీపురం (జనస్వరం) :** 12వ రోజు గిరి సేన జనసేన – జనం వద్దకు జనసేన కార్యక్రమంలో భాగంగా వీరఘట్టం మండలం జనసైనికులతో సమావేశం వీరఘట్టం మండలంలో, జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన కార్యక్రమంలో భాగంగా కార్యకర్తల సహకారంతో, ప్రతి ఇంటింటికి వెళ్ళి జనసేన సిద్ధాంతాలను మరియు రాష్ట్రములో గతంలో మరియు ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలు ప్రజలను ఏ విధంగా, మభ్యపెట్టి మోసం చేస్తున్నాయో, ప్రజలకి అర్థమయ్యే విధంగా చెప్పడం జరిగింది.. ప్రతి ఒక్కరి జీవితాలు బాగుండాలి, యువత అందరకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలి, మన రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే, గాజు గ్లాస్ గుర్తు – జనసేన పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పని చేయాలని మత్స. పుండరీకం, జనసేన జాని కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు మరియు జనసేన కార్యకర్తలు, గోపాల్, సుమన్, అమల, వినోద్, సాయి, ప్రణీత్, కృష్ణ, నాగరాజు, మక్క బాబ్జి సంతు పాల్గొన్నారు.

## ధనలక్ష్మిపై దురుసుగా ప్రవర్తించిన 1టౌన్ సిఐ, బాధితురాలిని పరామర్శించిన వినుత కోటా

**శ్రీకాళహస్తి, (జనస్వరం) :** పట్టణంలో హొటల్ నడుపుతున్న యజమాని భార్య ధనలక్ష్మిపై శ్రీకాళహస్తి పట్టణ 1టౌన్ సిఐ దురుసుగా ప్రవర్తించిన తీరు బాధాకరం. తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భాదితురాలు ధనలక్ష్మిని పరామర్శించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేనపార్టీ ఇంఛార్జి వినుత కోటా. ఒక మహిళపై ఇలా ప్రవర్తించడాన్ని తీవ్రంగా జనసేనపార్టీ తరపున ఖండిస్తున్నామని తెలిపారు. తప్పు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కానీ ఇలాంటి దురుసు ప్రవర్తన మంచిది కాదని తెలిపారు. ఈ సంఘటన వెనక అనేక అనుమానాలు తలెత్తుతున్నాయని తెలిపారు. గతంలో కూడా ఎమ్మెల్యే ప్రోద్భలంతో మాపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టారని ఎమ్మెల్యే కనుసన్నల్లోనే ఏ విషయం అయిన పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న తరుణంలో ఒక వైసిపి కార్యకర్తపై ఆమె అలా ప్రవర్తించడంపైన అనేక విషయాలు మా దృష్టికి వస్తున్నాయని తెలిపారు. బాధితులు వైసిపి కార్యకర్తలు అయినా కానీ స్థానిక ఎమ్మెల్యే ఇంత వరకు



స్పందించక పోవడం పై తప్పకుండా ఆలోచించాల్సిన విషయమే. గత కొంత కాలంగా ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలకు సహకరించడం లేదనే నెపంతో ఆమెను టార్గెట్ చేస్తూ ఇలా చేయించి, ఇరికించారని పలువురు తెలుపుతున్నారు. పోలీసులు ఎమ్మెల్యేలు చెప్పినట్టు కాకుండా చట్టాన్ని పాటిస్తూ ప్రజల పట్ల వ్యవహరించాలని, ఎవరు ఒత్తిడి తెచ్చినా చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఇలా దురుసుగా ప్రవర్తించడం తగదని, శ్రీకాళహస్తి డియస్పి, తిరుపతి ఎస్పీ విచారణ చేసి దురుసు ప్రవర్తన చేసిన పోలీస్ అధికారిపై తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలురు ముని కుమార్, త్యాగరాజు, భాగ్యలక్ష్మి, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెదారులు గ్రామీణుల పాట్లు పడుతున్నారన్న జనసేన ప్రధాన కార్యదర్శి దారం అనిత

**మదనపల్లి (జనస్వరం) :** రైతులకు ఉపయుక్తంగా గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేసేందుకు మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో ప్రతిపాదనలు పంపారు. ఆరు నెలల అవుతున్న ఇంతవరకు నిధులు మంజూరు కాలేదని, జిల్లాలోని చాలా పల్లెదారులు దెబ్బతిన్నాయని చిత్తూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి దారం అనిత అన్నారు. అన్నమయ్య జిల్లాలో రాజంపేట రాయచోటి లక్కిరెడ్డిపల్లె, రైల్వే కోడూరు, మొలకలచెరువు, అంగళ్ళు, మదనపల్లె, వాల్మీకిపురం, కలికి,రి పీలేరులో వ్యవసాయ కమిటీలు ఉన్నాయి. ఈ మార్కెట్ యార్డుల పరిధిలో 33 కోట్లతో 78 రోడ్లు 210 కిలోమీటర్లు మేరకు అభివృద్ధి చేసేందుకు పంచాయతీరాజ్ ఇంజనీర్లు అంచనాల తయారుచేసి ఇవ్వడంతో ఏఎంసీ అధికారులు నిధులు కోసం రాష్ట్ర అధికారులకు పంపారు. ప్రతిపాదించిన రోడ్లు రైతులు ఎక్కువగా వినియోగించుకుంటున్నవే.. అన్నదాతలు తమ ఉత్పత్తులను సులువుగా కమిటీలకు చేరవేసేందుకు సౌకర్యం ఉంటాది. ఇప్పటికే కమిటీల్లో గత మూడేళ్లుగా నిధులకు కేటాయింపులు లేవని పశు మానవ ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించకుండా మానేశారు. కనీసం రోడ్డైన బాగుపడితే చాలా అన్న రైతుల పోలిక ఫలించడం లేదు. ప్రజాపతినిధులు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను కలిసినప్పుడు కూడా గ్రామీణ రోడ్ల దుస్థితిని వివరించారు. రాష్ట్ర అధికారులు మాత్రం నిద్ర మంజూరులో జాప్యం చేస్తున్నారు. 33 కోట్లతో ప్రతిపాదనలో ఉన్న ఆరు నెలలుగా మంజూరు కానీ నిధులను వెంటనే మంజూరు చేసి దెబ్బతిన్న రోడ్లను సరిచేయాలని జనసేన పార్టీ తరపున కోరుతున్నామని అన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

పాఠకులకు మనవి

జనస్వరం ఈ – వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ – 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay
UPI id : janaswaram@ybl

# మానసిక రోగి సునీత బోయ



## జనసేన పార్టీ ఇమేజ్‌ని దెబ్బతీసేందుకే ఎవరో పన్నిన కుట్ర

**నెల్లూరు (జనస్వరం) :** జనసేన పార్టీ కార్యాలయం, శ్రీహరి నగర్, నెల్లూరులో నేను జనసేన కార్యకర్త అని చెప్పుకునే ఒక మానసిక స్థితి బాగా లేని సునీత అనే ఒక రోగికి సమాధానం చెబుతూ, జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో వీర మహిళలు ఆలియా మరియు కోలా విజయ లక్ష్మి, రాధమ్మ ఆధ్వర్యంలో మీడియా మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మానసిక రోగి సునీత బోయ అని అన్నారు. వీధిన పోయే ప్రతి ఒక్కరూ గొడవ పెట్టుకునే తత్వం, జనసేనకు ఆపాదించడం అందరికీ పరిపాటి అయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వందలాది కేసులో బోయ సునీతకు సొంతం అన్నారు. నెల్లూరులో ఉన్నందుకు ఎంతో మందితో వాగ్వాదానికి దిగిన వైనమన్నారు. జనసేన పార్టీకి ఏమాత్రం సంబంధం లేని వ్యక్తి. జనసేన నాయకులు ఇంచార్జ్ ను దెబ్బతీసే విధంగా మాట్లాడితే సహించేది లేదని.. ఒళ్ళు పగలగొడతామని హెచ్చరించారు. మీడియా మిత్రులు కూడా వీరు ఇటువంటి వారిని ప్రోత్సహించ వద్దని కోరుతున్నామన్నారు. జనసేన పార్టీని జనసేన పార్టీ నాయకులు ఇమేజ్ ని దెబ్బతీసేందుకే ఎవరో పన్నిన కుట్రని అన్నారు. పిచ్చి వారిపైన పోలీసులు సైతం కేసు పెట్టలేరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన నాయకులు అని జనసేన ఇన్చార్జి కించపరిచే విధంగా దుర్భాషలాడుతే సహించేది లేదంటూ ప్రెస్ మీట్ నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయం వద్ద గొడవకు దిగిన అమ్మాయిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న మధ్యాహ్నం నుంచి ఆమె తీరును గమనిస్తున్న పోలీసువారికి ఆమె మానసిక పరిస్థితి బాగోలేదు అని ఒక స్థితికి వచ్చి స్టేషన్కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు విజయలక్ష్మి, రాధమ్మ, కస్తూరి, సావిత్రి, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి కష్టాలు ఎందుకు పరిష్కారం కావట్లేదు

## అవనిగడ్డ జనసేన నాయకులు



**అవనిగడ్డ (జనస్వరం) :** దివిసీమలోని కోడూరు, నాగాయలంక మండలాలకు సాగునీటి కష్టాలు ఎందుకు పరిష్కారం కావట్లేదని జనసేన పార్టీ అవనిగడ్డ నాయకులు గుడివాక శేషుబాబు ప్రశ్నించారు. అవనిగడ్డలో శేషుబాబు మీడియాతో మాట్లాడుతూ గత పాలకులు సాగునీటి సరఫరాలో విఫలమయ్యారని గతంలో ఉద్యమాలు చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మూడేళ్ళగా కోడూరు మండలానికి సాగు నీటి సమస్య ఎందుకు పరిష్కారం చేయలేదని ప్రశ్నించారు. కోడూరు మండలంలో నేటికీ చేలు దమ్ము చేసుకునేందుకు సాగు నీళ్లు అందని గ్రామాలు ఉన్నాయన్నారు. నాగాయలంక మండలంలో వేసిన నాట్లకు తడులకు నీరు అందక ఆయిల్ ఇంజన్లు పెట్టుకోవలసి వస్తోందన్నారు. ఈ సమస్యల నేపథ్యంలో సాగునీటిని అందించటంలో వైసీపీ కూడా విఫలమైందని అంగీకరిస్తారా అని ప్రశ్నించారు. పులిగడ్డ ఆక్విడెక్ట్ దెబ్బతింటున్నా కనీసం బాగు చేయించలేదన్నారు. ఈ పాలకులు కొత్తవి నిర్మించే సత్తా లేకపోయినా కనీసం బ్రిటిష్ వారు నిర్మించిన ఆక్విడెక్టు అయినా కాపాడాలని కోరారు.

# సూళ్లూరుపేటలో మన ఇల్లు - మన జనసేన



**సూళ్లూరుపేట (జనస్వరం) :** సూళ్లూరుపేట మండలం ఇలుపూరు మేజర్ పంచాయితీ లోని సుమారు 370 పైగా కుటుంబాలను జనసేన యువనేత రోసనూర సోమశేఖర్ నాయకత్వంలో స్థానిక జనసైనికుల ఆధ్వర్యంలో మన ఇల్లు – మన జనసేన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి కుటుంబాన్ని కలుస్తూ, స్థానిక సమస్యలన్నీ ప్రజలను నేరుగా అడిగి తెలుసుకుంటూ పాలనలో మార్పు తీసుకురావాలి అన్న కోణంలో జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేయాలన్నారు. 2024లో జనసేన పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిని చేయవలసిందిగా గ్రామాల ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొరవారి సత్రం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు యాల్లంపాటి రిషి, వెంకయ్య, సుబ్బు, ఆనంద్, రమేష్, శ్రీను, మహేష్, వెంకటేష్, దశయ్య, దయాకర్, సోము, రాఘవయ్య, మాతయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ, టీడీపీల నుండి జనసేనలోకి చేరికలు

**ఎచ్చెర్ల (జనస్వరం) :** ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు కాంతిశ్రీ అధ్వర్యంలో రణస్థలం మండలం నుంచి వైసీపీ, టీడీపీ పార్టీల నుంచి సుమారు 200 కుటుంబాలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్విని, రాష్ట్ర కార్యనిర్వాహణ వైస్ ప్రెసిడెంట్ డా విశ్వక్షేన్ జనసేనపార్టీ లోకి కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి భావజాలాలు నచ్చి పార్టీలో చేరడానికి అనేకమంది ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. నేడు పార్టీలోకి చేరిన వారిలో అధికమంది యువత ఉండడం శుభపరిణామమన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తామని, రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజాం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఎన్ని రాజు, జి.సిగడాం మండల నాయకులు మీసాల రవికుమార్, (సర్పంచ్ నిద్దాం) జనసేన నాయకులు కరిమజ్జి మల్లేశ్వరరావు, శ్రీ బలరాం, మధుబాబు, సువ్వాడ రామారావు, అప్పలనాయుడు, రెడ్డి వెంకటరమణ, సందీప్ జనసైనికులు నాయకులు పాల్గొన్నారు.



# నర్సిపురంలో నా సేన కోసం - నా వంతు



**పార్వతీపురం (జనస్వరం) :** నియోజకవర్గం నర్సిపురం గ్రామ జనసైనికులు "నా సేన కోసం నా వంతు" కార్యక్రమంలో పాల్గొని తమకు తోచినంత విరాళాలు ఫోన్ పే ద్వారా అందజేశారు. ప్రతి ఒక్కరూ జనసేనపార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్రి మణికంఠ, పైలా రాజు, కాత విశ్వేశ్వర రావు, చేరుకుబిల్లి వినోద్, బొబ్బిలి ప్రదీప్, అశోక్, ఆగూరు మణి, దుర్గాప్రసాద్ కేశవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశాంతియుత ధర్నాకి సంఘీభావం

**నక్కపల్లి (జనస్వరం) :** మండలంలోని మత్స్యకారులు హెటిరో కంపెనీ పైపు లైన్లకు వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా చేపట్టిన మహాశాంతియుత ధర్నాకి మొదటి రోజు నుండి ఈరోజు 300వ రోజు వరకు నిరంతరం అండగా నిలబడిన జనసేన పార్టీ. 300వ రోజు సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడపాటి శివదత్ మాట్లాడుతూ సుమారు 15000 మత్స్యకార కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు వరకు పట్టించుకోకుండా, కెమికల్ కంపెనీకి కొమ్ము కాయడం చాలా బాధాకరం. ప్రభుత్వం తక్షణమే స్పందించి విష రసాయన వ్యర్థ జలాలను వదిలే పైపు లైన్లను పూర్తిగా తొలగించి, మత్స్యకార గ్రామాలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకపోతే ఎన్నిరోజులు అయినా ఈ ధర్నా కొనసాగుతుందన్నారు. ఒకవేళ బలవంతపు చర్యలు చేపడితే మత్స్యకారుల తరుపున ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడానికైనా సిద్ధం అని ప్రభుత్వానికి, అధికారులకు హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సూళ్లూరుపేట నియోజకవర్గంలో దిగ్విజయంగా 50 రోజులు పవనన్న ప్రజాబాట



**సూళ్లూరుపేట (జనస్వరం) :** సూళ్లూరుపేట నియోజకవర్గంలో చేపడుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం దిగ్విజయంగా 50 రోజులు పూర్తి చేసుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమం 50రోజులు పూర్తి కావడంతో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ఆదివారం సూళ్లూరుపేట పట్టణంలోని శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పేదలకు అన్నదానం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సూళ్లూరుపేట నియోజకవర్గంలో పవనన్న ప్రజాబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలపై అధ్యయనం చేస్తూ పవనన్న ఆశయాలు.. సిద్ధాంతాలతో పాటు జనసేన పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న మేనిఫెస్టోను ప్రజలకు పూర్తి స్థాయిలో వివరిస్తున్నట్లు తెలియజేశారు. శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆశీస్సులతో నియోజకవర్గంలో చేపట్టిన ప్రజాబాట కార్యక్రమం 50 రోజుల పాటు దిగ్విజయంగా కొనసాగిందన్నారు. పవనన్న ప్రజాబాటకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లిన సమయంలో ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి వారి సమస్యలు తెలియజేయడంతో పాటు రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీకి అండగా నిలిచి పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చేసుకుంటామని ప్రజలంతా భరోసా ఇస్తున్నారు అని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గంలో జనసేన జెండాను ఎగురవేసి నియోజకవర్గాన్ని జనసేన అడ్డాగా మారుస్తామని తెలియజేశారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఉన్న వేనాటి సుబ్బారెడ్డి కాలనీ లో 50వ రోజు పవనన్న ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉయ్యాల ప్రవీణ్ తెలియజేశారు. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో తన వెన్నంటూ నడుస్తున్న జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, యువతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాలకొండలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**పాలకొండ (జనస్వరం) :** పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు సమక్షంలో వీరఘట్టం మండల జనసేన నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు సత్తిబాబు మాట్లాడుతూ వీరఘట్టం మండలంలో గడప గడపకు జనసేన పార్టీ సిద్ధాంతాలు మేనిఫెస్టో తీసుకెళ్లే విధంగా కార్యచరణ చేపట్టాలని, కౌలు రైతుల భరోసా యాత్ర మొదలైనటువంటి అంశాలను ప్రజలకు వివరించవలసిన అవసరం ఉందన్నారు. పార్టీ ప్రయోజనాల కోసం అందరు కలిసి పని చేయాలని ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సమావేశంలో వీరఘట్టం మండలం జనసేన నాయకులు సతివాడ వెంకటరమణ, గర్భాపు నరేంద్ర, రౌతు గోవిందరావు, కేవీఆర్ నాయుడు, సుమన్, వీరమహిళ సొండి అమల, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలని గుర్తించి, పరిష్కరించే పార్టీగా జనసేన
### జనసేన నాయకులు భరత్



**నెల్లూరు (జనస్వరం) :** రాష్ట్రంలో చాలా నియోజకవర్గాల్లో చేస్తున్న పవనన్న ప్రజా బాట, పాదయాత్ర వల్ల ప్రజల సమస్యలను గుర్తించి, పరిష్కరించే పార్టీగా జనసేనని ప్రజలు చూస్తున్నారని జనసేన నాయకులు భరత్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఆ సమస్యలని జనసేనాని మాత్రమే పరిష్కరించగలరని ప్రజలు అభిప్రాయ పడుతున్నారన్నారు. జనవాణి కార్యక్రమం ద్వారా సామాన్య ప్రజల సమస్యలను చాలా వరకు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ఇక నియోజకవర్గ పరిధిలో సమీక్షలు, నిర్వహించి పవన్ కళ్యాణ్ గారు బస్ యాత్ర మొదలు పెడితే రాబోయే ఎన్నికల్లో గెలుపు ఖాయంగా కనిపిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు, బ్లడ్ క్యాంప్ లు నిర్వహిస్తూ ప్రజలకి అందుబాటులో ఉంటూ ప్రజల కొరకు ప్రజలలో ఒకరు వచ్చి పెట్టిన పార్టీ జనసేన అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఓఎన్‌జీసీకి వ్యతిరేకంగా రైతుల దీక్షకు మద్దతు

కొత్తపేట, (జనస్వరం) : సంధిపూడి గ్రామంలో ఉన్న ఓఎన్‌జీసీ వారు రైతులు పంటల పొలాలు నుంచి రిగ్ వెళ్ళినందున 4సంవత్సరాలు క్రితం రైతులుకి రోడ్డు వేయిస్తాము అని చెప్పి నేటి వరకు పట్టించుకోకపోవడంతో ఓఎన్‌జీసీకి వ్యతిరేకంగా నిన్నటి నుండి రైతులు దీక్ష చేపట్టారు. దానికి మద్దతుగా కొత్తపేట జనసేన ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ దీక్షలో పాల్గొన్ని వాళ్ళకు సంఘీభావం తెలియచేయడం జరిగింది. బండారు శ్రీనివాస్ సంబంధిత అధికారులుతో మాట్లాడటం జరిగింది. వాళ్ళు రేపు ఉదయం 11గంటలు వరకు సమయం అడగడంతో రేపటి వరకు చూసి స్పందిన పక్షంలో జనసేన పార్టీ నుండి బలంగా తదుపరి కార్యచరణ ఉంటుంది అని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల డేవిడ్, సంధిపూడి గ్రామ సర్పంచ్ తోట భవానీ వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి, పినపళ్ళ గ్రామ సర్పంచ్ సంగీత సుభాష్, మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్య, సలాది జేపీ, కొత్తపల్లి నగేష్, గారపాటి త్రిమూర్తులు, భైశెట్టి రాంబాబు, తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి పలువురు యువకులు చేరిక

**మంగళగిరి, (జనస్వరం) :** మంగళగిరి పట్టణం, రత్నాల చెరువులో పలు పార్టీలకు పనిచేసిన యువత ఈరోజు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో మంగళగిరి నియోజకవర్గ ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా జనసేన పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. తదనంతరం చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పలు పార్టీల్లో పనిచేసిన యువత ఈ రోజున జనసేన పార్టీ సిద్ధాంతాలు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ భావజాలం నచ్చి జనసేన పార్టీలో చేరడం జరిగిందని, నేడు ఆంధ్ర రాష్ట్రం చూస్తుంటే ఏ పార్టీలోనూ లేనివిధంగా జనసేన పార్టీలోనే ఎక్కువగా యువత చేరుతున్నారని, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ, పవన్ కళ్యాణ్ ఆంధ్ర రాష్ట్ర సీఎం అయ్యే విధంగా, మంగళగిరి నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ జనసేనపార్టీ కోఆర్డినేటర్ వెంకట మారుతీరావు, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీని వాసరావు, మంగళగిరి మండల సంయుక్త కార్య దర్శి సుంకర సాంబశివరావు, మంగళగిరి పట్టణ జనసేన పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జొన్నా దుల పవన్ కుమార్, చిల్లపల్లి యూత్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, యర్రబాలెం గ్రామ నాయ కులు, సుందరయ్య జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## జనసైనికుడికి ఆర్థిక సాయం



**ఏలూరు (జనస్వరం) :** కొయ్యలగూడెం మండలం, యర్రంపేట గ్రామనికి చెందిన పైలా కృపనందం ఒక సామాన్య రైతు కుటుంబనికి చెందిన వాడు. గత 5 నెలలుగా ప్రేగు, లివర్ వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్య నిమిత్తం కోసం ఇప్పటికే 5 లక్షలు ఖర్చు అయ్యింది. ఇంకా మరో 5 లక్షలు కావాల్సి ఉండగా కృపనందం తండ్రి ఆర్థిక ఇబ్బందులతో సతమతవుతు న్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రూ. 1,50,000 అందించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేనపార్టీ అండగా ఉంటున్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జనసేన నాయకులకు, గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు.

## భగత్ సింగ్ జయంతి వేడుకలు



**నడుకూరు, (జనస్వరం) :** భగత్ సింగ్ జయంతి సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండ, నడుకూరు గ్రామంలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేనపార్టీ నాయకులు మత్స పుండరీకం మాట్లాడుతూ 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ భారత యువత గుండెల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపి, బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన విప్లవ వీరుడు, అతి చిన్న వయసులో ప్రాణాల సైతం త్రుణప్రాయంగా దేశం కోసం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు భగవత్ సింగ్ అని కొనియాడారు. యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు చింత గోవర్ధన్, వాన కైలాష్, మక్క లక్ష్మీ నారాయణ, వావిలపల్లి విశ్వేశ్వర రావు, మజ్జి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నౌగాడ గ్రామంలో జనసేన ప్రజాబాట



**సీతంపేట (జనస్వరం) :** సీతంపేట మండలంలో పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ బలోపేతం కోసం నౌగాడ గ్రామంలో జనసేన ప్రజాబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామంలో యువకులతో సమావేశం అయ్యి పార్టీ విధా నాలను, సిద్ధాంతాలు వివరించారు. భవిష్యత్తులో పార్టీ అధికారంలోకి వస్తే గిరిజనులకు పెద్ద పీట వేస్తూ గిరిజన సమస్యల పై నిరంతర కృషి చేస్తుందని చెప్పటం జరిగింది. గ్రామంలో ఉండే సమస్యలు రోడ్లు, త్రాగు నీటి ఎక్కవ ఉందని చెప్పారు. వారి సమస్యలు తెలుసుకుని వారికి భరోసా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీతంపేట మండలం జనసేన పార్టీ నాయకులు, మండంగి విశ్వనాథ్, కుండంగి శ్రీకాంత్, ఉప్పెంద్ర, గణేష్, దుర్గారావు, సిం హాద్రి, జనసైనికులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బటన్ ముఖ్యమంత్రి పాలనలో ప్రజలు కష్టాలపాలు
### విజయనగరం జనసేన నాయకులు



**విజయనగరం (జనస్వరం) :** జనంలోకి జనసేన కార్యక్రమాన్ని పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, మరియు విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) మంగళవారం ఉదయం రాజీవ్ స్టేడియం రోడ్, ఫైర్ ఆఫీస్ జంక్షన్ వద్దనున్న కూరగాయల సంతవద్ద నిర్వహించారు. కార్యక్రమలో భాగంగా జనసేన సిద్ధాంతాలతో కూడియున్న ప్రవాసాంధ్రుల ఇచ్చిన క్యాలెండర్లు, జగన్ పాలనలో ప్రజలు పడుతున్న అవస్థలు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలకు చేస్తున్న సహాయ కార్యక్రమాల వివరాలతో కూడియున్న కరపత్రాలను మార్కెట్ లో ఉన్న ప్రజలకు పంచిపెట్టడం జరిగింది. ఈసందర్భంగా పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యంగా చేపడుతున్న రైతు భరోసాయాత్ర,ప్రజావాణి, రాష్ట్రంలో పాడైపోయిన రోడ్లపై పోరాటం, కష్టాల్లో ఉన్న ప్రజలకు ఆర్థికంగా అందిస్తున్న మొదలగు సహాయ చర్యలు ప్రజలకు తెలియజేయాలని అలాగే జగన్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలతీరును కరపత్రాల రూపంలో ప్రజల్లోకి చాలా బలంగా తెలపాలనే ఉద్దేశ్యంతో కరపత్రాల రూపంలో కార్యక్రమాన్ని చేపట్టామని, ముఖ్యమంత్రి బటన్ నొక్కడమే తప్ప ప్రజలకు మేలు జరగట్లేదని ద్వజమెత్తారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వంక నరసింగరావు, దంతులూరి రామచంద్రరాజు, యువనాయకులు లోపింటి కళ్యాణ్, ముదిలి శ్రీనివాసరావు, కులదీప్, కుమార్ పాల్గొన్నారు.

### ఆత్మకూరు జనసేనపార్టీ ఆధ్వర్యంలో
## భగత్ సింగ్ జయంతి వేడుకలు

ఆత్మకూరు, (జనస్వరం) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆత్మకూరు జనసేనపార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయనకి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ప్రజల ఆశీర్వాదంతో పవనన్న ప్రజాబాట 17వ రోజు,ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నెల్లూరు పాలెం ఎస్సీ కాలనీలో పర్యటించి, అక్కడ ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేనపార్టీ తరపున తమవంతు కృషి చేస్తామని వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు సురేంద్ర, చంద్ర, వంశీ, భరత్, రవి, వేణు, భాను కిరణ్, అనిల్, నాగరాజు, హజరత్, మోక్షత తదితరులు పాల్గొన్నారు.



# భూమి కోల్పోయిన రైతులకు నష్టరిహారాన్ని తక్షణమే చెల్లించాలి

- పోలవరం ప్రాజెక్టు కాలువ వలన భూమి కోల్పోయిన రైతలకు ఎకరాకు 40 లక్షలు నష్టరిహారాన్ని చెల్లించాలి
- తోటపల్లి నీరు తక్షణమే విడుదల చేసి చీపురుపల్లి, నెల్లిమర్ల నియోజకవర్గం రైతులను ఆదుకోవాలి
- రైతులకు న్యాయం జరిగే వరకు జనసేన తరపున పోరాటం చేస్తామని తెలిపిన నాయకులు ఆదాడ మోహనరావు, దంతులూరి రామచంద్ర రాజు



**విజయనగరం (జనస్వరం) :** చీపురుపల్లి నియోజక వర్గం, గుర్ల మండలంలో కొండగంౖడెదు, ముద్దాడ పేట, పల్ల పేట, పతిగిరి గిట్లలో, పోలవరం ప్రాజెక్టు సుజలధార కాలువ వలన భూమి సుమారు 180 ఏకరాలు భూమిని రైతులు కోల్పోయి, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకుండా, రైతులు కష్టాల్లో ఉండగా.. రైతులకు అండగా నిలుస్తామని గురువారం ఉదయం ఆయా గ్రామాల్లో జనసేన పార్టీ నాయకులు దంతులూరి రామచంద్ర రాజు, ఆదాడ మోహనరావు, వంక నరసింగరావు రైతులతో సమావేశాలు నిర్వహించి, రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించే వరకు జనసేన అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈసందర్భగా నాయకులు రామచంద్ర రాజు, ఆదాడ మోహన రావు మాట్లాడుతూ సుజలధార కాలువ ద్వారా భూమికోల్పోయిన రైతులకు ఏకరాకు 40 లక్షలు నష్టరిహారాన్ని ఇవ్వాలని, అలాగే తోటపల్లి నీరును తక్షణమే విడుదల చేసి, చీపురుపల్లి, నెల్లిమర్ల నియోజకవర్గం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు నష్టపరిహారం చెల్లించి, రైతులకు న్యాయం జరిగేవరకు జనసేన తరుపున పోరాటం చేస్తామని తెలిపారు.

## వైసీపీ, టీడీపీ జనసేన పార్టీలోకి చేరికలు

**చింతకుంట (జనస్వరం) :** చింతకుంట గ్రామపంచాయతీ పశువులేటివారిపల్లెలో ఉమ్మడి చిత్తూరు జిల్లా, అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ ఉత్తర్వులు మేరకు, మండల కమిటీ మండల అధ్యక్షుడు సమావేశంలో నిర్వహించడం జరిగింది. సభ నిర్వహించబడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు వైసీపీ, టిడిపి కార్యకర్తలు జనసేనలో చేరడం జరిగింది. వారికి కండువా కప్పి మండల ప్రెసిడెంట్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చింతకాయల కృష్ణ సీనియర్ నాయకులు మాట్లాడుతూ, నా సేన నా వంతు కార్యక్రమాన్ని ప్రజలేకి తీసుకెళ్లాలని, అలాగే పార్టీని బలోపే దిశగా ప్రయాణించాలని, ప్రతి ఒక్కరికి దిశా నిర్దేశం చేయడం జరిగింది. మిగతా జనసేన నాయకులు మాట్లాడుతూ కళ్యాణ్ గారి భావజాలాలు నచ్చి పార్టీలో చేరడానికి అనేకమంది ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. నేడు పార్టీలోకి చేరిన వారిలో అధికమంది యువత ఉండడం శుభపరిణామమని అన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తామని, రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపిచ్చారు. జనసేన నాయకులు ప్రతిరోజు సాయంకాలం 6 గంటల నుండి 8 గంటల వరకు గ్రామాల్లో తిరిగి, ప్రజలను ఉత్తేజపరిచి, రాబోయే 2024లో పవన్ కళ్యాణ్ సీఎం చేసే విధంగా ప్రయత్నించాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ జనసే న నాయకులు చింతకాయల కృష్ణయ్య, ఎర్ర వారి పాలెం మండల ప్రెసిడెంట్ ముండ్లపాటి మురళి, జిల్లా సెక్రెటరీ కలప రవి, పోటుకూరి ఆనంద్, శ్రీమతి బీగాల అరుణ, మండల ఉపాధ్యక్షులు ఎర్ర నరేంద్ర, జనరల్ సెక్రెటరీ గుర్రం విశ్వనాథ్, సెక్రటరీస్ ముని సురేష్ వై బాలా పి సుబ్బు, మరియు ఎర్రవారిపాలెం జన సైనికులు వీర మహిళలు, చిన్న గొట్టిగల్లు మండల ప్రెసిడెంట్, యశ్వంత్, మరియు జన సైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**వీరఘట్టం, (జనస్వరం) :** పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలం, బొడ్లపాడు గ్రామంలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో గ్రామసేన జనసేన - జనం వద్దకు జనసేన కార్యక్రమంలో భాగంగా పదవ రోజు బొడ్లపాడు గ్రామంలో జనసేనపార్టీ క్రియాశీలక సభ్యుడు అన్ను రామకృష్ణ కుమార్తె అన్ను చరణ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన జానీ, మత్స పుండరీకం, కర్ణేన సాయి పవన్ లు విద్యార్థులకు (పేడ్స్) ఫ్లాక్స్, బుక్స్, పెన్సిల్స్, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన జానీ మాట్లాడుతూ ఇటువంటి విద్యార్థులు భవిష్యత్ బాగుండాలని, విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వం, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి కోరారు. మీ బంగారు భవిష్యత్తు కోసం జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ ప్రారంభించారన్నారు. అలాగే మత్స పుండరీకం మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్న మాటకు తగ్గట్టుగా విద్యార్థులు బాగా చదువుకోవడం, వివిధ క్రీడలు ఆడాలి, తెలియని నేర్చుకోవాలి, విద్యార్థిగా మీ బాధ్యతలు సరిగ్గా నిర్వహించాలి అప్పుడే ఉత్తమ పౌరులుగా గుర్తించబడతారు. పవన్ కళ్యాణ్ ఎంతో మంది అనాధ పిల్లలను, నిరు పేదలను అదుకుంటున్నారని తెలిపారు. కర్ణేన సాయి పవన్ మాట్లాడుతూ నేటి యువత, విద్యార్థులు పవన్ కళ్యాణ్ ని ఆదర్శంగా తీసుకుని వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. కష్టాల్లో ఉన్న వారికి జనసేనపార్టీ తరుపున అదుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్లపాడు గ్రామ యువత, వీరమహిళలు పాల్గొన్నారు.

## పేదోడి, కార్మికుల, కూలీల, ఉసురు తగలడం ఖాయం : జనసేన నాయకులు




**విజయనగరం (జనస్వరం) :** జనంలోకి జనసేన కార్యక్రమాన్ని పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) గురువారం కంటోన్మెంట్ గణేష్ కోవెల కూడలిలో నిర్వచించారు. ముందుగా భవన నిర్మాణ కార్మికులకు పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ప్రజల పక్షాన నిలబడి చేస్తున్న ప్రజాసేవ వివరాలతో కూడిన కరపత్రాలు, జగన్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలతో కూడియున్న కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు ఆదాడ మోహనరావు మాట్లాడుతూ ఒక్క అవకాశం అని జగన్ రెడ్డి అందలమెక్కి రాష్ట్రాన్ని అతలాకుతలం చేసి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజానీకానికి రోడ్డున పడేసారాని, ఆఖరికి కూలీలకు, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేక, ఉత్తరాంధ్ర నుంచి పొరుగురాష్ట్రాలకు వలసలు వెళ్లిపోతున్నారని, ఖచ్చితంగా రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల ఉసురు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగులుతుందని దుయ్యబట్టారు. గతప్రభుత్వాల పనితీరును చూసారు గనుక, ఓడిపోయినా నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రకలపక్షాన నిలబడి అన్ని విధాల సహాయం చేస్తున్న పవన్ కళ్యాణ్ కు ఈసారి అవకాశం ఇవ్వాలని కోరారు.

జనసేన నాయకులు దంతులూరి రామచంద్ర రాజు, పార్టీ యువ నాయకులు లోపింటి కళ్యాణ్, సీరకుమార్, పత్రి సాయి, బంగా రాజు, భాస్కర రావు పాల్గొన్నారు.

## జనసేనపార్టీకి ఓటు వేయండి



**ఆత్మకూరు, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 18వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరు పాలెం బీసీ కాలనీలో పర్యటించి అక్కడి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేనపార్టీ తరఫున తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇవ్వడం జరిగింది. మున్సిపాలిటీగా రూపాంతరం చెంది పుష్కరకాలము గడిచినప్పటికీ నేటికీ మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రజలు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు. సకల సౌకర్యాలతో ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేనపార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేనపార్టీ నాయకులు చంద్ర, వంశీ, సురేష్, పవన్, తిరుమల, నాగరాజు, అనిల్, భాను కిరణ్, హాజరత్ తదితరులు పాల్గొన్నారు.

## షణ్ముఖ వ్యూహం రాష్ట్రాభివృద్ధికి చిహ్నం
### కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 135వ రోజున 50వ డివిజన్ సంతపేటలోని శ్రీనివాసపురం ప్రాంతంలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ తిరిగి ప్రజాసమస్యలను అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ అడుగులు పడ్డాయని, రాష్ట్ర ప్రజలందరూ పవనన్న ముఖ్యమంత్రి కావాలని బలంగా కోరుకుంటున్నారని, తమ ఆశీస్సులు అందిస్తున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ రూపొందించిన షణ్ముఖ వ్యూహం రాష్ట్రాభివృద్ధికి చిహ్నంగా మారనుందని, పవనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మంచి రోజులు రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొబైల్ లైబ్రరీ ఏర్పాటు

**పార్వతీపురం (జనస్వరం) :** భగత్ సింగ్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు సంఘ సంస్కర్త మజ్జి క్రిష్ణమూర్తి చేతుల మీదుగా “భగత్ సింగ్ మొబైల్ లైబ్రరీ” ప్రారంభోత్సవం చేశారు. అందులో భాగంగా పార్వతీపురం పట్టణంలోని గాయత్రీ డిగ్రీ కళాశాలలో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి కావలసిన పుస్తకాలు విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. త్వరలోనే పార్వతీపురంలోని అన్ని కాలేజీలకు ఈ భగత్ సింగ్ మొబైల్ లైబ్రరీ సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. మన ఈ మొబైల్ లైబ్రరీకి కూడా రాజాన పవన్ అధ్యక్షులుగా మరియు చిట్లి గణేష్ ఉపాధ్యక్షులుగా మరో 10 మంది కమిటీ సభ్యులతో లైబ్రరీ కార్యకలాపాలు నిర్వహిస్తారన్నారు.



## సమస్యలపై గళం విప్పిన వీరవాసరం ఎంపిటిసిలు



**భీమవరం (జనస్వరం) :** వీరవాసరం మండలం పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. అందులో భాగంగా మండలంలో ఉన్న అధికారాలతో సమీక్ష సమావేశంలో అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో జనసేన ఎంపిటిసి లు వివిధ సమస్యల మీద చర్చించారు. అందులో ముఖ్యంగా ఆర్ఎంబి వారితో రోడ్ల దుస్థితి గురించి మంచి నీరు, డ్రైనేజ్ వ్యవస్థ గురించి కూడా వివరించాము. అంతేకాకుండా మండల పరిషత్తు నిధులు కోటి 50 లక్షలు ఉండగా వాటితో ఎటువంటి అభివృద్ధి పనులు జరగకుండా శాసనసభ్యులైన గ్రంధి శ్రీనివాస్ ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి చెయ్యలేదన్నారు. మీటింగ్‌లో కూడా ప్రస్తుత ఇంచార్జ్ ఎంపీడీవోతో ఇదే విషయాన్ని అడగగా ఆయన కూడా మాకు సహ కరించడం లేదని, ఈ నిధులు విషయంగా ఇప్పటివరకు ముగ్గురు ట్రాన్ఫర్ అయ్యి వెళ్లిపోవడం జరిగింది. ఇప్పుడున్న ప్రస్తుత ఇన్చార్జి ఎండిఓ పరిస్థితి కూడా అదే ఇది ఇలానే ఉంటే మా మండలంలో అభివృద్ధి కుంట పడుతుంది కాబట్టి స్థానిక శాసనసభ్యులు వారు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మాకు సహకరించాలని మేము కోరుకుంటున్నామని జనసేన ఎంపిటిసి లు గూల్లపల్లి విజయలక్ష్మి, వర్ధినీది వెంకటలక్ష్మి, యల్లబండి ఇందిర, గొంది ఆదిలక్ష్మి, కందుకూరి విజయకుమారి అన్నారు.

## క్రియాశీలక జనసైనికుడికి భీమా పరిహారం అందజేత



**రామచంద్రాపురం (జనస్వరం) :** రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పొలిశెట్టి చంద్రశేఖర్, కాజులూరు మండల అధ్యక్షులు బోండా వెంకన్న ఆధ్వర్యంలో అంద్రంగి గ్రామం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు దూబా వెంకటేశ్వరరావుకి 50,000 రూపాయలు చెక్ అందజేయడం జరిగింది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ క్రియాశీలక కార్యకర్త లకు ఏర్పాటుచేసిన యాక్సిడెంటల్ భీమా పథకం ద్వారా ఇటీవల కరెంట్ షాక్ తగిలి గాయాలు అయ్యిన దూబా వెంకటేశ్వరరావు గారికి రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు దూబా వెంకటేశ్వరరావుకి 50,000 రూపాయల చెక్కు అంద్రంగి గ్రామంలో అందజేయడం జరిగింది.

## జనసేనపార్టీలోకి భారీగా చేరికలు




**ఆళ్ళగడ్డ (జనస్వరం) :** ఆళ్ళగడ్డ నియోజకవర్గం, రుద్రవరం మండలంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి తెలుగు పేట కాలనీకి చెందిన వైసీపీకి చెందిన 100 మంది ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య సమక్షంలో చేరారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ఎవరికి ఏం కష్టం వచ్చినా అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు నరేంద్ర యాదవ్, నయమత్ ఖాన్, కుమ్మరి నాగే ంద్రా, గుర్రప్ప, వెంకటసుబ్బయ్య, ఆంజనేయులు, బ్రహ్మేంద్ర కుమార్, కేశవ, ప్రసాద్, శ్రీను, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన వీరమహిళ కుటుంబానికి ఆర్థిక సాయం



**శృంగవరపుకోట (జనస్వరం) :** వేపాడ మండలం ఆకుల సీతంపేట గ్రామం జనసేన వీర మహిళ తండ్రి కాలం చెల్లారు.. ఈ పేద జనసేన వీరమహిళని పరామర్శ చేసి 5000 రూపాయలు ఆర్థికంగా సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గం నాయకులు వబ్బిన సత్య నారాయణ, వేపాడ మండలం నాయకులు.. సుంకర అప్పారావు, జొన్నపల్లి సత్తిబాబు, కోలా మధు, అలమండ రాంబాబు, ఎస్.కోట మండల నాయకులు కొట్యాడ రామకోటి, కొత్తవలస మండల నాయకులు గొరపల్లి రవి జనసైని కులు పాల్గొన్నారు.

# బంటుమిల్లిలో జనసైనికుల అరెస్టు అప్రజాస్వామ్యం

### పెడన జనసేన నాయకులు ఎస్ వి బాబు



**పెడన, (జనస్వరం) :** పెడన నియోజవర్గంలోని శివారు ప్రాంతాలైన కృత్తివెన్ను, బంటుమిల్లి మండలల వైద్య అవసరాల కోసం చిన్నపాండ్రాకులో 30 పడుకుల ఆసుపత్రిని గత ప్రభుత్వ హయాంలో నిర్మించడం జరిగింది. ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు సరిగా లేనందున మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలంటూ ఈ రోజు బంటుమిల్లిలో మా జనసైనికులు నిరసన దీక్షలు చేపట్టారు. బంటుమిల్లి పోలీస్ స్టేషన్ పోలీసులు మా జనసైనికుల దీక్షను భగ్నం చేసి వారిని అరెస్టు చేయడం జరిగింది. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన దీక్ష చేస్తున్న జనసైనికులను అరెస్టు చేయడాన్ని పెడన నియోజవర్గ జనసేనపార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ వి బాబు తెలిపారు. అరెస్టు చేసిన మా జనసైనికులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే చిన్న పాండ్రాక ఆసుపత్రి పూర్తిస్థాయి అందుబాటులోకి రాలేదు. వైద్య సిబ్బంది కొరత వలన ప్రజలు తమకు అవసరమైన వైద్య సేవలను పొందలేకపోతున్నారు. కృత్తివెన్ను, బంటుమిల్లి మండలంలోని ప్రజలు తమ వైద్య అవసరాల కోసం సుమారు 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న మచిలీపట్నం, గుడివాడ, భీమవరం వెళుతున్నారు. ఒక్కొక్కసారి సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వైసిపి ప్రభుత్వం వచ్చాక ప్రజా ఆరోగ్యాన్ని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని వాపోయారు. సంబంధిత వైద్యాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి చిన్న పాండ్రాక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని జనసేనపార్టీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

## జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**అమలాపురం (జనస్వరం) :** నల్లమిల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు గొకరకొండ ఆనంద్ క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మెండా శ్రీకాంత్ లింగోలు పండు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిమిత్తం 10,000 వేల రూపాయలు ఆనంద్‌కి అందజేయడం జరిగింది. మొత్తం ఇన్ఫెక్షన్స్ ఆపరేషన్ నిమిత్తం 45 వేలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలియజేయగా ఇప్పుడు 10,000 అందజేయగా మిగిలిన మొత్తాన్ని పార్టీ నాయకులతో మాట్లాడి ఆపరేషన్ సమయానికి అందజేస్తామని లింగోలు పండు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేమవరప్పాడు ఉపసర్పంచ్ కిరణ్, వాకపల్లి వెంకటేశ్వరావు, జనుపల్లి ఎంపిటిసి సభ్యులు పోలిశెట్టి చిన్ని, నల్లా వెంకటేశ్వరావు, అల్లాడ రవి, నల్లా సత్తిబాబు, గొకరకొండ కుమార్, కురచా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సన్నపు యోహాను కుటుంబానికి పరామర్శ



**రాజానగరం (జనస్వరం) :** పల్లకడియం గ్రామానికి చెందిన దళిత నాయకులు 'సన్నపు యోహాను గుండెపోటుతో మృతి చెందారు. రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి వారి కుటుంబ సభ్యు లను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్తులో జనసేన తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. తూర్పుగోనుగూడెం సర్పంచ్ గళ్ళ రంగా, చిట్టిప్రోలు సత్తి బాబు, కానవరం రామకృష్ణ, ముఖ్య నాయకులు పల్లకడియం జనసేన పార్టీ అధ్యక్షులు వేమవరపు వెంకటేశ్వర్లు, వేమవరపు సుబ్రహ్మణ్యం, బొర్రా చిన్ని బాబుగారు, గెడ్డం శ్రీను, ఇజ్జిన చంటి, కొండా మాలయ్య, రొక్కల సుబ్బారావు, వి.సుబ్రహ్మణ్యం, రొక్కాల కిట్టయ్య, కస్తూరి బద్రి, బుర్ర గోపాలం, వేమవరపు యేసు, వి.చంటి, వేమవరపు సుబ్రహ్మణ్యం, వెంకి, శ్రీను, విజ్జ అబ్బాస్, వి. శ్రీను, తదితర నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.


## జయరాం రెడ్డి ఆధ్వర్యంలో "ఇంటింటా జనసేన"



**అనంతపురం (జనస్వరం) :** అనంతపురం నియోజకవర్గంలో నీరుగంటి వీధి లో క్రియాశీలక సభ్యులను కలిసి "నా సేన కోసం – నా వంతు" కార్యక్రమ ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది. క్రియాశీలక సభ్యులను కలిసి వారి ఇంటికి వెళ్లి క్రియాశీలక సభ్యత్వ కిట్లు అందజేస్తూ, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో%ా% ఆ ఆశయాలను వివరిస్తూ ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో అనంత పురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ మెరుగు శ్రీనివాస్, భవాని నగర్ మంజునాథ్, హితేంద్ర చౌదరి, ప్రవీణ్ కుమార్, అమర్నాథ్ రాయల్ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి

**పాలకొండ (జనస్వరం) :** మండల పరిషత్ అధికారి డొంక త్రినాథ్ గారిని పాలకొండ నియోజకవర్గం జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు కలిసి సమస్యలను వివరించారు. పాలకొండ మండలంలో వున్న వివిధ సమస్యలతో పాటుగా, పరిసర ప్రాంతాల్లో డెంగ్యూ సమస్యలతో ప్రజలు చాలా అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. డెంగ్యూ వ్యాధి నుండి ప్రజలను రక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని మరియు కాలువలు పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందచేయడం జరిగింది. మండల పరిషత్ అధికారి (ఎంపీడీఓ) సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డొంక శివ ప్రసాద్, మిడితాన ప్రసాద్, గర్భాపు నరేంద్ర, పెనుగొండ రాజశేఖర్, దోంపాక సాయి కుమార్, సంతోష్, పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి మద్దతుగా జనసేన



**పిఠాపురం (జనస్వరం) :** కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన బొంతు రమణ అనే గీత కార్మికుడుని పీడీ చట్టం క్రింద అరెస్ట్ చేసి సెంట్రల్ జైలుకు తరలించారు. అక్కడ అస్వస్థతకు గురైన రమణ కాకినాడ జనరల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. మృతుని కుటుంబాన్ని పిఠాపురం నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జి మాకినీడి శేషుకుమారి పరామర్శించి, జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుంది అని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరపున ఇస్తానని ప్రకటించారో మాటమీద నిలబడి సకాలంలో అందించాలని కోరారు. సకాలం లో మృతుని కుటంబానికి న్యాయం జరగక పోతే జనసేన పార్టీ రమణ కుటుంబానికి అండగా నిలిచి పోరాటం చేస్తామని తెలియజేశారు.